# మహాప్రస్థానం

Next

1వ భాగము

కొంపెల్లజనార్ధనరావు కోసం

తలవంచుకు వెళ్ళిపోయావా, నేస్తం!
సెలవంటూ ఈ లోకాన్నివదిలి ...

తలపోసిన వేవీ కొనసాగకపోగా ,
పరివేదన బరువుబరువు కాగా,
అటుచూస్తే, ఇటుచూస్తేఎవరూ
చిరునవ్వూ , చేయూతాఇవక---
మురికితనంకరుకుతనం నీ
సుకుమారపుహృదయానికి గాయం చేస్తే---
అటు పోతే, ఇటు పోతే అంతా
అనాదరణతో, అలక్ష్యంతోచూసి,
ఒక్కణ్ణి చేసివేధించారని, బాధించారని
వెక్కి వెక్కి ఏడుస్తూవెళిపోయావా, నేస్తం!
తలవంచుకువెళిపోయావా, నేస్తం!

దొంగ లంజకొడుకు లసలే మెసలే ఈ
ధూర్తలోకంలోనిలబడజాలక
తలవంచుకునేవెళిపోయావా, నేస్తం!
చిరునవులనేపరిషేచన చేస్తూ....

అడుగడుగునా పొడచూసే
అనేకానేక శత్రువులతో,
పొంచి చీకట్లో కరవజూసే
వంచకాల ఈ లోకంతో పొసగక
అంచితానంత శాంతసామ్రాజ్యం

దేన్ని వెతుక్కుంటూ వెళ్ళావోయ్, నేస్తం!
ఎంత అన్యాయం చేశావోయ్,నేస్తం!
ఎన్ని ఆశలు నీమీదపెట్టుకుని,

ఎన్ని కలలు నీ చుట్టూపోగుచేసుకొని...
అన్నీ తన్నివేశావా, నేస్తం!
ఎంత దారుణం చేశావయ్యా,నేస్తం!

బరంపురంలో మనం ఇంకా
నిన్నగాక మొన్నమాట్లాడుతున్నట్టే ఉంది!
కాకినాడ నవ్య సాహిత్యపరిషత్తును
కలకలలాడించిన నీనవు
కనబడకుండాకరిగిపోయిందా ఇంతట్లోనే !
విశాఖపట్టణం వీధుల్లోమనం
"ఉదయిని" సంచికలుపట్టుకు తిరగడం

జ్ఞాపకం ఉందా?
చెన్న పట్టణపుసముద్రతీరంలో మనం
అన్నీ పిచిక గూళ్ళేనాకట్టింది?
సాహిత్యమే సమస్తమూఅనుకొని,
ఆకలీ, నిద్రా లేక,
ఎక్కడ ఉన్నామో, ఎక్కడకుపోతామో తెలియని
ఆవేశంతో,
చుక్కలలో ఆదర్శాలనులెక్కిస్తూ
ఎక్కడకో పోతూన్నమనల్ని
రెక్కపట్టి నిలబెట్టిలోకం
ఎన్నెన్ని దుస్సహదృశ్యాలు చూపించి,
ఎన్నెన్ని దుస్తర విఘ్నాలుకల్పించి,
కలలకు పొగలనూ,కాటుకలనూ కప్పి,
శపించిందో, శఠించిందోమనల్ని :
తుదకు నిన్నువిషనాగురలలోనికి లాగి,
ఊపిరి తిత్తులను కొలిమితిత్తులుగా చేసి,
మా కళ్ళల్లో గంధకజాలలు ,
గుండెలలో గుగ్గిలపుధూమం వేసి,
మా దారిలో ప్రశ్నార్థంచిహ్నాల
బ్రహ్మ చెముడుడొంకలు కప్పి,
తలచుకున్నప్పుడల్లా
తనువులోఅణువణువులో
సంవర్త భయంకర
ఝుంఝూ పవనంరేగిస్తూ
ఎక్కడకు విసిరిందయ్యానిన్ను:

ఎంత మోగించిందయ్యామమ్ము:
ఎవరు దు:ఖించారులేనేస్తం : నువు చనిపోతే,
ఏదో నేనూ, ఆరుగురుస్నేహితులూ తప్ప:
ఆకాశం పడిపోకుండానే ఉంది:
ఆఫీసులకు సెలవు లేదు:
సారా దుకాణాల వ్యవహారం
సజావుగానే సాగింది:
సానుభూతి సభలలోఎవరూ
సాశ్రు నేత్రాలుప్రదర్శించలేదులే నీ కోసం:
ఎవరి పనులలో వాళ్ళు:
ఎవరి తొందరలో వాళ్ళు:
ఎవరికి కావాలి, నేస్తం:
ఏమయిపోతేనేం నువు:
ఎవరూ నిన్ను స్మరించడంలేదులే:
ఎవరికి కావాలి, నేస్తం :నువు
కాగితం మీద ఒక మాటకుబలి అయితే ,
కనబడని ఊహ నిన్నుకబళిస్తే :
అందని రెక్క నిన్నుమంత్రిస్తే: నిమంత్రిస్తే:
ఎవరికి కావాలి నీ నేస్తం?
ఏమయిపోతేనేం నువు?
మా బురద రోజూ హాజరు:
మా బురఖా మేముతగిలించుకున్నాం:
మా కాళ్ళకు డెక్కలుమొలిచాయి,
మా నెత్తికి కొమ్ములలాగే:
మమ్మల్ని నువుపోల్చుకోలేవు:
లేదు నేస్తం! లేదు...
నీ ప్రాభవం మమ్మల్నివదలలేదు:
నిరుత్సాహాన్ని జయించడం
నీ వల్లనేనేర్చుకుంటున్నాము:
ప్రతికూల శక్తుల బలంమాకు తెలుసు
భయం లేదులేఅయినప్పటికీ:
నీ సాహసం ఒకఉదాహరణ:
నీ జీవితమే ఒరవడి:
నిన్న వదలిన పోరాటం
నేడు అందుకొనకతప్పదు:

కావున ఈ నిరాశామయలోకంలో

కదనశంఖంపూరిస్తున్నాను:
ఇక్కడ నిలబడి నిన్ను
ఇవాళ ఆవాహనంచేస్తున్నాను:
అందుకో ఈ చాచిన హస్తం:
ఆవేశించు నాలో :
ఇలా చూడు నీ కోసం
ఇదే నా మహాప్రస్థానం :

జయభేరి

నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధ నొక్కటిఆహుతిచ్చాను:
నేను సైతం
విశవృష్టికి
అశ్రు వొక్కటి ధారపోశాను:
నేను సైతం
భువన ఘోషకు
వెర్రిగొంతుక విచ్చిమ్రోశాను:
ఎండకాలం మండినప్పుడు
గబ్బిలంవలె
క్రాగిపోలేదా:
వానకాలం ముసరి రాగా
నిలువు నిలుపున
నీరు కాలేదా?
శీతకాలం కోత పెట్టగ
కొరడు కట్టీ,
ఆకలేసీ కేకలేశానే:
నే నొకణ్ణే
నిల్చిపోతే--
చంద్ర గాడ్పులు,వానమబ్బులు,మంచుసోనలు
భూమి మీదా
భుగ్న మౌతాయి:
నింగినుండీ తొంగిచూసే
రంగు రంగుల చుక్కలన్నీ
రాలి, నెత్తురు క్రక్కుకుంటూ
పేలిపోతాయి:
పగళ్ళన్నీ పగిలిపోయీ,
నిశీథాలూ విశీర్ణిల్లీ,

మహాప్రళయంజగం నిండా
ప్రగల్భిస్తుంది:
నే నొకణ్ణి ధాత్రినిండా
నిండిపోయీ--
నా కుహూరుతశీకరాలే
లోకమంతా జల్లులాడే
ఆ ముహూర్తా లాగమిస్తాయి:

నేను సైతం
ప్రపంచాబ్జపు
తెల్లరేకై పల్లవిస్తాను:
నేను సైతం
విశవీణకు
తంత్రినై మూర్ఛనలుపోతాను:
నేను సైతం
భువన భవనపు
బావుటానై పైకి లేస్తాను:

2-6-1933

## ఒకరాత్రి

గగనమంతా నిండి, పొగలాగుక్రమ్మి---
బహుళపంచమి జ్యోత్స్నభయపెట్టు నన్ను:
ఆకాశపు టెడారి నంతటా,ఆకట:
ఈ రేయి రేగింది ఇసుక తుపాను:
గాలిలో కనరాని గడుసుదయ్యాలు
భూ దివమ్ములమధ్య ఈదుతున్నాయి:
నోరెత్తి, హోరెత్తినొగులు సాగరము:
కరి కళేబరములాకదలదు కొండ:
ఆకాశపు టెడారిలో కాళ్ళుతెగిన
ఒంటరి ఒంటెలాగుందిజాబిల్లి:
విశమంతా నిండి, వెలిబూదివోలె--
బహూళపంచమి జ్యోత్స్నభయపెట్టు నన్ను:

## ఆకాశదీపం

గదిలో ఎవరూ నేరు,
గదినిండానిశ్శబ్దం,
సాయంత్రంఆరున్నర,
గదిలోపల చినుకులవలెచీకట్లు.

ఖండపరశుగలకపాలగణముల
   చూస్తున్నది గది.
   కనుకొనకులలో ఒకటివలె
   చూపులేని చూపులతోతేరి

గదిలోపలఏవేవో ఆవిరులు.
   దూరాన నింగిమీద తోచినఒక చుక్క
   మిణుకు చూపులు మెలమెల్లగా విసిరి
   గదిని తలపోతతోకౌగిలించుకొంటున్నది.

ఒకదురదృష్టజీవి
   ఉదయం ఆరున్నరకు
   ఆ గదిలోనే ఆరిపోయాడు.

అతనిదీపం ఆ గదిలో
   మూలనక్కి మూలుగుతున్నది.
   ప్రమిదలో చమురుత్రాగుతూ
   పలు దిక్కులు చూస్తున్నది.

చీకటిబోనులో
సింహములానిలుచున్నది.
కత్తిగంటుమీద
నెత్తుటిబొట్టులాగున్నది.
ప్రమిదలోనిలిచి
పలుదిక్కులుచూస్తున్నది దీపం.

అకస్మాత్తుగాఆదీపం
ఆకాశతారను చూసింది.
రాకాసికేకలు వేసింది.
(నీకూనాకూ చెవుల సోకనికేకలు.)
ఆకాశతార ఆదరపు చూపులుచాపింది.
అలసిపోయిందిపాపం, దీపం.
ఆకాశతారఆహ్వాన గానం చేసింది.
దీపంఆరిపోయింది.
తారగామారిపోయింది.

7-3-1934

## బుక్కులు

కుక్కపిల్లా,
అగ్గిపుల్లా,
సబ్బుబిళ్ళా----

హీనంగా చూడకుదేన్నీ:
కవితామయమేనోయ్అన్నీ:

రొట్టెముక్కా,
అరటితొక్కా,
బల్లచెక్కా---

నీ వేపే చూస్తూ ఉంటాయ్:
తమ లోతు కనుక్కోమంటాయ్:

తలుపుగొళ్ళెం,
హారతిపళ్ళెం,'
గుర్రపుకళ్ళెం---

కాదేదీ కవిత కనర్హం:
ఔనౌను శిల్ప మనర్ఘం:

ఉండాలోయ్కవితావేశం :
కానీవోయ్రస నిర్దేశం:
దొరకదటోయ్శోభాలేశం:

కళ్ళంటూ ఉంటేచూసి,
వాక్కుంటే వ్రాసీ:

ప్రపంచమొక పద్మవ్యూహం:
కవితమొక తీరని దాహం:

14-4-1934

## అవతారం

యమునిమహిషపు లోహఘంటలు
మబ్బుచాటున
ఖణేల్‌మన్నాయి :

నరకలోకపుజాగిలమ్ములు
గొలుసుత్రెంచుకు
ఉరికిపడ్డాయి:

ఉదయసూర్యుని సప్తహయములు
నురుగులెత్తే
పరుగుపెట్టేయి :

కనకదుర్గాచండ సింహంజూలు దులిపీ,ఆవులించింది :
ఇంద్రదేవునిమదపు టేనుగుఘీంకరిస్తూ, సవాల్ చేసింది:

నందికేశుడు
రంకెవేస్తూ,
గంగడోలునుకదిపి గెంతేడు :

ఆదిసూకర
వేదవేద్యుడు
ఘుర్ఘురిస్తూ,కోర సాచాడు :

పుడమితల్లికి
పురుటినొప్పులు
కొత్తసృష్టిని స్ఫురింపించాయి :

14-4-1934

## బాటసారి

కూటికోసం,కూలికోసం
పట్టణంలోబ్రతుకుదామని---

తల్లిమాటలు చెవినిపెట్టక
బయలుదేరినబాటసారికి,
మూడురోజులుఒక్కతీరుగ
నడుస్తున్నాదిక్కు తెలియక---

నడిసముద్రపు నావ రీతిగ
సంచరిస్తూ,సంచలిస్తూ,
దిగులుపడుతూ,దీనుడౌతూ
తిరుగుతుంటే---

చండచండం, తీవ్రతీవ్రం
జరంకాస్తే,
భయంవేస్తే,
ప్రలాపిస్తే---

మబ్బుపట్టీ,గాలికొట్టీ,
వానవస్తే,వరదవస్తే,
చిమ్మచీకటి క్రమ్ముకొస్తే
దారితప్పిన బాటసారికి
ఎంతకష్టం:

కళ్ళువాకిట నిలిపిచూచే
పల్లెటూళ్ళోతల్లి ఏమని
పలకరిస్తోందో....?
చింతనిప్పులలాగుకన్నుల
చెరిగిపోసేమంటలెత్తగ,
గుండుసూదులుగ్రుచ్చినట్టే

శిరోవేదనఅతిశయించగ,
రాత్రి,నల్లని రాతి పోలిక
గుండెమీదనే కూరుచుండగ,
తల్లిపిల్చేకల్లదృశ్యం
కళ్ళముందట గంతులేయగ
చెవులుసోకనిపిలుపులేవో
తలచుకుంటూ,కలతకంటూ----

తల్లడిల్లే,
కెళ్ళగిల్లే
వల్లటిల్లేబాటసారికి
ఎంతకష్టం :
అతనిబ్రతుకున కదేఆఖరు :
గ్రుడ్డిచీకటిలోనుగూబలు
ఘూకరించాయి;
వానవెలసీమబ్బులో ఒక
మెరుపుమెరిసింది ;
వేగుజామునుతెలియజేస్తూ
కోడికూసింది ;
విడినమబ్బుల నడుమనుండీ
వేగుజుక్కావెక్కిరించింది ;
బాటసారికళేబరంతో
శీతవాయువుఆడుకుంటోంది ;
పల్లెటూళ్ళోతల్లి కేదో
పాడుకలలోపేగు కదిలింది :

18-5-1934

## ఆశాదూతలు

సర్గాలుకరిగించి,
సప్నాలుపగిలించి,
రగిలించిరక్తాలు, రాజ్యాలుకదిపి---
ఒకడు తూరుపు దిక్కునకు:

పాపాలుపండించి,
భావాలుమండించి,
కొలిమినిప్పులురువి, విలయలయనవి-----
ఒకడు దక్షిణ దిక్కు:

ప్రాకారములుదాటి,
ఆకాశములుతాకి,
లోకాలుఘూకాల బాకాలతో నించి,
ఒకడు దీచికి :

సింధూరభస్మాలు,
మందారహారాలు,
సాంద్రచందనచర్చ సవరించి
ఒకడు పడమటికి:

మానవకోటి సామ్రాజ్యదూతలు,కళా
యజ్ఞాశముల్గాలులై, తరగలై,తావులై,
పుప్పొళ్ళు,కుంకుమల్, పొగలైసాగిరి :

1-6-1934

ఐ

భూతాన్ని,
యజ్ఞోపవీతాన్ని,
వైప్లవ్యగీతాన్నినేను ;
స్మరిస్తేపద్యం,
అరిస్తేవాద్యం,
అసలవేదికముందు అస్రనైవేద్యం:

లోకాలు,
భవభూతిశ్లోకాలు,
వరమేష్టిజూకాలు నా మహోద్రేకాలు:
నాఊహ చాంపేయమాల:
రసరాజ్యడోల :
నాఊళ కేదారగౌళ :

గిరులు,
సాగరులు,కంకేళికా మంజరులు,
ఝురులునా సోదరులు :
నేనొక దుర్గం :
నాదొకసర్గం :
అనర్గళం,అనితరసాధ్యం నా మార్గం;

1-6-1934

## సంధ్యాసమస్యలు

ఆ సాయంత్రం....
రాక్సీలోనార్మా షేరర్,
బ్రాడ్వేలోకాంచనమాల:
ఎటకేగుటో సమస్య తగిలం
దొకవిద్యార్థికి :
ఉడిపీశ్రీకృష్ణవిలాస్‌లో--
అటుచూస్తే బాదం హల్వా,
ఇటుచూస్తే సేమ్యా యిడ్లీ:
ఎంచుకునేసమస్య కలిగిం
దొకఉద్యోగికి :
ఆ సాయంత్రం....
ఇటుచూస్తే అప్పులవాళ్ళూ
అటుచూస్తే బిడ్డలఆకలి :
ఉరిపోసుకుచనిపోవడమో,
సముద్రమునపడిపోవడమో --
సమస్యగాఘనీభవించిం
దొకసంసారికి :

## దేనికొరకు

వేళకాని వేళలలో,
లేనిపోనివాంఛలతో--
దారికానిదారులలో ,
కానరానికాంక్షలతో --
దేశంకొరకు పదే పదే
దేవులాడుతావ్?
ఆకటితో,అలసటతో ,
ప్రాకులాడతావ్?

శ్రీనివాసరావ్:

శ్రీనివాసరావ్:
దేనికోసమోయ్?
నడిరాతిరికడలివద్ద
హోరుగాలిఉపశ్రుతిగ,
నీలోనేనీవేదో
ఆలపించుతావ్?
అవ్యక్తపుటూహలతో
ఆలపించుతావ్?
జగమంతానిదుర మునిగి
సద్దణగిననడిరాతిరి
నీలోనేనీ వేదో
ఆలకించుతావ్?
శ్రీనివాసరావ్:
శ్రీనివాసరావ్:

1939

# కేక

నిద్రకువెలియై ...
నేనొంటరినై....
నాగదిలోపల చీకటిలో
చీకటిలోపలనాగదిలో :
నాగదిలో...
చీకటిలో....

నేనొక్కడినై....
నిద్రకువెలియై...
కన్నులనిండినకావిరితో :
కావిరినిండి కన్నులతో:
కన్నులలో....
కావిరితో.....

నిద్రకువెలియై....
నేనొక్కడనై ...
గుండెలకప్పినగుండెలతో :

కుంపటికప్పినగుండెలతో :
గుండెలలో.....
కుంపటితో.....

నాకనుగోనల,
నాయెదగోడల,
నాలుగుదిక్కుల బాకులతో....
బాకులతోటల బాటలతో....
బాటలలో...
బాకులతో....
భగభగ భుగ భుగ
భగభగ మండే
నాగది చీకటి నాలుకతో:
నాలుకచీలిన నాగులతో:

నాగదిలో.....
నాగులతో....
ఇరవైకోరల,
అరవైకొమ్ముల,
క్రూరఘోర కర్కోటకులో ?
దారుణమారణ దానవభాషలు :
ఫేరవభైరవ భీకరఘోషలు :
ఘోషలభాషల,
ఘుంటలమంటల
కంటకకంతపు గణగణలో ?
చిటెకెలమెటికల చిటపటలో?

నేనొంటరినై...
నిద్రకువెలియై...
చీకటిలోపల నా గదిలో:
నాగదిలోపల చీకటిలో:
చీకటిలో...
ఆకటితో....

20-6-1939

## మహాప్రస్థానం

Previous Next

14వ భాగము

### పేదలు

అంతేలే పేదల గుండెలు:
అశ్రువులే నిండిన కుండలు:
శ్మశానమున శశికాంతులలో
చలిబారిన వెలి రాబండలు:
అంతేలే, పేదల మూపులు:
అణగారు జగవిధి త్రోద్రోపులు,
వయోధిత వటకుటీరములవలె
భరియించవు బాధల మోపులు:
అంతేలే, పేదల చేతులు:
శ్లథ శైశిర పలాశరీతులు :
విశుష్కములు, పరిపాండురములు :
విచలించెడు విషాద హేతులు:
అంతేలే, పేదల కన్నులు:
వినమ్రములు, వెతల వ్రణమ్ములు:
తుఫానులో తడిసిన , జడిచిన
గోమాతల కన్నుల తమ్ములు:
అంతేలే, పేదల బ్రతుకులు:
తిరిపెమునకు పిడికెడు మెతుకులు:
తెరువెరుగని దీర్ఘ రాత్రిలో
తలపగిలెడి తలపుల గతుకులు :

### గర్జించు రష్యా!

గర్జించు రష్యా :
గాండ్రించు రష్యా :
పర్జన్య శంఖం పలికించు రష్యా :
దౌర్జన్య రాజ్యం ధ్వంసించు రష్యా :
లేలే, రష్యా :
రారా, రష్యా :

రష్యా: రష్యా : రష్యా : ఓ రష్యా :
వ్యక్తిసతస్సిద్ధ సాతంత్రదాతా:
పతితనిర్గతిక ప్రపంచత్రాతా:
బావికలసర్ణభవన నిర్మాతా:
లేలేలేరష్యా :
రారారారష్యా
రష్యా: రష్యా : రష్యా : రష్యా

పుష్కిన్,గోగోల్, షెకోవ్, టాల్స్టాయ్,
డోస్టోయ్వస్కీ,గోర్కీ, కూప్రిన్
శిల్పసమ్రాట్టులై
జీవితంమథియించి,
పాపపంకం నుండి పద్మాలుపుట్టించి,
కార్మికసర్గాన్ని కలగన్నరష్యా :
రష్యా: రష్యా : రష్యా : నా రష్యా :
మార్క్స్,ఎంగెల్స్ మహాప్రవక్తలై
మానవపురోగమన మార్గాలుతెరువగా
లెనిన్తపస్సు.
స్టాలిన్సేద్యం
జలించిన,ఫలించిన సముజ్జలతేజం :
యునైటెడ్సోవియట్ సోషలిస్ట్రాజ్యం
సాతంత్రశత్రువుల గుండెల్లోబల్లెం :
వరపీడనాపరుల ప్రాణాలఅభైరవి :
రారారా,రష్యా :
లేలేలే,రష్యా :
రష్యా: రష్యా : రష్యా : ఓ రష్యా :

ఈఅగ్ని వర్షాలు,
ఈరక్తపాటాలు,
ఎలాగూవచ్చాయి, ఏమయితేకానీ :
ఈసవన రంగంలో ఎగరనీజీవాలు :
ఈసమయం తుది చూడక
ఇకనిలిచిపోరాదు :
తిరుగులేనిప్రతిజ్ఞ తీసుకోరష్యా :
పెట్టుబడికూటాలు కట్ట కడుతున్నాయి:
కుట్రలు, కూహకం చెలరేగుతున్నాయి
అసత్యప్రచారపు రేడియో బాకా:

రాజకీయాలలోరంగుల వేషాలు,
మరఫిరంగులు తెచ్చిమందిచ్చి రష్యా :
విమానబాహువులువిసురుతూ, రష్యా : :
అనంతప్రపంచం అంతటానీవై
నీగొడుగు నీడల్ని సాగించురష్యా :
సతంత్రత,సమానత సాధించురష్యా :
రష్యా: రష్యా : రష్యా : ఓ రష్యా :
సుప్తకంకాళాలు మేలుకొంటున్నాయి:
ప్రపంచపడగెత్తి బుసకొట్టిలేచింది :
కార్మికులు,కర్షకులు , తాడితులు,పీడితులు ---
కెరటాలుగాపోంగి తిరగబడుతున్నారు:
ప్రపంచంనీ కోసం పరిపకంగా వుంది :
కోటిగొంతులునిన్ను కోరి రమ్మన్నాయి:
కోటిచేతులు నిన్నుకౌగిలిస్తున్నాయి :
సైఅంటూ రష్యా :
జైఅంటూ రష్యా :
లేలేలేరష్యా :
రారారారష్యా :
రష్యా: రష్యా : రష్యా : ఓ రష్యా :

1941

## నిజంగానే

నిజంగానేనిఖిలలోకం
నిండుహర్షంవహిస్తుందా ?
మానవాళికినిజంగానే
మంచికాలంరహిస్తుందా ?

నిజంగానే,నిజంగానే
నిఖిలలోకంహసిస్తుందా ?
దారుణదేషాన్ని పెంచే
దానవతంనశిస్తుందా ?

బానిసలసంకెళ్ళు బిగిసే
పాడుకాలంలయిస్తుందా ?
సాధుసతపుసోదరతపు
సాదుతత్త్వంజయిస్తుందా ?

జడలువిచ్చిన, సుడులురెచ్చిన
కడలినృత్యం శమిస్తుందా?
నడుమతడబడి,సడలి,ముడుగక
పడవతీరం క్రమిస్తుందా ?

నిజంగానే, నిజంగానే ?

## నీడలు

చూడు,చూడు, నీడలు:
నీడలు,పొగ మేడలు :
యుగయుగాల దోపిడిలో,
నరనరాలరాపిడిలో---
పగమారిన,
పొగచూరిన

శాసనాలజాడలు :
జాలిజార్చుగోడలు :
చూడు,చూడు, నీడలు:
నీడలు,పొగ మేడలు :

చూడు,చూడు, నీడలు:
పేదవాళ్ళవాడలు :

నరనరాలవేదనలో
తరతరాలరోదనలో--
బక్కచిక్కి:
బిక్కచచ్చి
పడినబతుకు గోడలు:
పాడుపడ్డవాడలు :
చూడు,చూడు, నీడలు:
పేదవాళ్ళవాడలు :
చూడు,చూడు, నీడలు:
పూలులేని కాడలు :
తరతరాలచెరసాలల
రకరకాలతెరచాటుల
పొదిగిటిలో
ఒదిగిలిపడు
నిర్భాగ్యపునీడలు :
ఎడారిలోఓడలు :
చూడు,చూడు, నీడలు:
పూలులేనికాడలు :

చూడు,చూడు, నీడలు:
పీడలతోక్రీడలు :
చూడు,చూడు, నీడలు:
సూర్యునితోక్రీడలు :
సూర్యునిసూదులతో
క్రీడలాడునీడలు :

## జగన్నాథునిరథచక్రాలు

పతితులార:
భ్రష్టులార:
బాధాసర్పదష్టులార :

బ్రతుకుకాలి,
పనికిమాని,
శనిదేవత రథచక్రపు
టిరుసులలోపడి నలిగిన
దీనులార:
హీనులార:
కూడులేని, గూడు లేని
పక్షులార: భిక్షులార :
సఖులవలనపరిచ్యుతులు,
జనులవలనతిరస్కృతులు,
సంఘానికిబహిష్కృతులు---
జితాసువులు,

చ్యుతాశవులు.
హృతాశ్రయులు,
హతాశులై
ఏడవకండేడవకండి :
మీరక్తం , కలగి కలగి
మీనాడులు కదలికదలి
మీప్రేమలు కనలికనలి
ఏడవకండేడవకండి.

ఓవ్యథానివిష్టులార :
ఓకథావశిష్టులార :
పతితులార:

భ్రష్టులార:
బాధాసర్పదష్టులార:
ఏడవకండేడవకండి :

వస్తున్నాయొస్తున్నాయి...
జగన్నాథ,
జగన్నాథ,
జగన్నాథరథచక్రాల్ :
జగన్నాథునిరథచక్రాల్ :
రథచక్రాల్,
రథచక్రాల్,
రథచక్రాల్,రథచక్రా
లొస్తున్నాయొస్తున్నాయి :

పతితులార:
భ్రష్టులార:
మొయిల్దారిని
బయల్దేరిన
రథచక్రాల్,రథచక్రా
లొస్తున్నాయొస్తున్నాయి :

సింహాచలంకదిలింది,
హిమాలయంకరిగింది,
వింధ్యాచలంపగిలింది--
సింహాచలం,
హిమాచలం,

వింధ్యాచలం,సంధ్యాచలం...
మహానగాలెగురుతున్నాయి :
మహారథంకదులుతున్నాది:
చూర్ణమాన
ఘూర్ణమాన
దీర్ణమానగిరిశిఖరాల్
గిరగిరగిరతిరుగుతున్నాయి :
పతితులార:
భ్రష్టులార:
బాధాసర్పదష్టులార!
రారండో! రండో! రండి !

ఊరవతలనీరింకిన
చెరువుపక్క,చెట్టునీడ--
గోనెలతో, కుండలతో,
ఎటుచూస్తేఅటు చీకటి,
అటుదు ః ఖం,పటు నిరాశ--
చెరసాలలు,ఉరికొయ్యలు,
కాలువలోఆత్మహత్య!
దగాపడినతమ్ములార !
మీబాధలునే నెరుగుదును ....
వడాలో,కడు
జడిలో,పెను
చలిలోతెగనవసి కుములు
మీబాధలు, మీ గాధలు
అవగాహననాకవుతాయి
పతితులార:
భ్రష్టులార:
దగాపడినతమ్ములార :

మీకోసం కలం పట్టి,
ఆకాసపుదారులంట
అడవుడిగవెళిపోయే,
అరుచుకుంటూవెళిపోయే
జగన్నాథునిరథచక్రాల్,
రథచక్రప్రళయఘోష
భూమార్గంపట్టిస్తాను :
భూకంపంపుట్టిస్తాను :
నటధూర్జటి
నిటాలాక్షిపగిలిందట :
నిటాలాగ్నిరగిలిందట :
నిటాలాగ్ని:
నిటాలార్చి:
నిటాలాక్షిపటాలుమని
ప్రపంచాన్నిభయపెట్టింది:
అరెఝూ : ఝూ :
ఝుటక్,ఫటక్ ....

హింసననచ

ధ్వంసరచన
ధ్వంసనణచ
హింసరచన:
విషవాయువు,మరఫిరంగి,
టార్పిడో,టోర్నాడో :
అదివిలయం,
అదిసమరం,
అటోయిటో తెగిపోతుంది?

సంరంభం,
సంక్షోభం,
సమ్మర్ధన,సంఘర్షణ :
హాలాహలంచెలరేగింది :
పతితులార:
భ్రష్టులార:
ఇదిసవనం,
ఇదిసమరం,
ఈయెరిగిన ఇనుపడేగ,
ఈవండిన మంటపంట,
ద్రోహాలనుతూలగొట్టి,
దోషాలనుతుడిచిపెట్టి,
సాతంత్రం,
సమభావం,
సౌభ్రాత్రం
సౌహార్దం
పునాదుల్యఇళ్ళు లేచి,
జనావళికిశుభం పూచి---
శాంతి,శాంతి, శాంతి, శాంతి
జగమంతాజయిస్తుంది.
ఈసప్నం నిజమవుతుంది:
ఈసర్గం ఋజు వవుతుంది:
పతితులార:
భ్రష్టులార:
బాధాసర్పదష్టులార:
దగాపడినతమ్ములార :
ఏడవకండేడవకండి :
వచ్చేశాయ్,విచ్చేశాయ్,

జగన్నాథ,
జగన్నాథ,
జగన్నాథరథచక్రాల్,
జగన్నాథునిరథచక్రాల్,
రథచక్రాల్,
రథచక్రాల్,
రథచక్రాల్,రథచక్రాల్ ,
రారండో! రండో ! రండి !
ఈలోకం మీదేనండి:
మీరాజ్యం మీ రేలండి !

## శైశవగీతి

పాపం,పుణ్యం, ప్రపంచమార్గం---
కష్టం,సౌఖ్యం, శ్లేషార్థాలూ
ఏమీఎరుగని పూవుల్లారా,
అయిదారేడుల పాపల్లారా :

మెరుపుమెరిస్తే,
వానకురిస్తే,
ఆకసమునహరివిల్లు విరిస్తే
అవిమీకే అని ఆనందించే
కూనల్లారా:

అచ్చటికిచ్చటి కనుకోకుండా
ఎచ్చటెచ్చటికోఎగురుతుపోయే,
ఈలలువేస్తూ ఎగురుతుపోయే
పిట్టల్లారా:
పిల్లల్లారా:

గరికిపచ్చమైదానాల్లోనూ,
తామరపూవులకోనేరులలో,
పంటచేలలో,బొమ్మరిళ్ళలో,
తండ్రిసందిటా, తల్లికౌగిటా,
దేహధూళితో,కచభారంతో,
నోళులవ్రేళులు, పాలబుగ్గలూ,
ఎక్కడచూస్తే అక్కడ మీరై
విశరూపమునవిహరిస్తుండే
పరమాత్ములు
ఓచిరుతల్లారా :

మీదే,మీదే సమస్త విశం :

మీరేలోకపు భాగ్యవిధాతలు:
మీహాసంలో మెరుగులుతీరును
వచ్చేనాళ్ళవిభాప్రభాతములు:
ఋతువులరాణి వసంతకాలం
మంత్రకవాటంతెరుచుకునీ ,
కంచువృషభములఅగ్ని శ్వాసం
క్రక్కేగ్రీష్మం కదలాడీ,
ఏళ్ళు,బయళ్ళూ, ఊళ్ళూ,బీళ్ళూ
ఏకంచేసే వర్షాకాలం,
సచ్ఛకౌముదుల శరన్నిశీథినులు,
హిమానీనిబిడ హేమంతములు,
చలివడకించేశైశిరకాలం
వస్తూపోతూ దాగుడు మూతల
క్రీడాలాడుతవిమీ నిమిత్తమే :
ఇవాళలాగేఎప్పుడు కూడా
ఇనబింబంపయనించు నింగిపై :
ఎప్పుడుకూడా ఇవాళలాగే
గాలులువీచును, పూవులుపూచును :
నాకుకనంబడు నానాతారక,
లనేకవర్ణా, లనంతరోచులు
దిక్కుదిక్కులాదివ్యగీతములు
మీరువీటికి వారసులే :ఇవి
మీలోకూడా మిలమిలలాడును:

నాగత శైశవ రాగమాలికల
ప్రతిధ్వనులకై,
పోయినబాల్యపు చెరిగినపదముల
చిహ్నాలకోసం,
ఒంటరిగాకూర్చుండి ఊరుపులు
కదిలేగాలికి కబళమునిస్తూ,
ప్రమాదవీణలు కమాచిపాడగ
సెలయేళ్ళను,లేళ్ళను లాలిస్తూ,
పాతాళానికిపల్టీకొట్టీ
వైతరణీనదిలోతులు చూస్తూ,
శాంతములే,కే కాంతముగా, ది
గ్భ్రాంతిలోమునిగి గుటకలు వేస్తూ,
మెటికవిరుస్తూ ఇట కూర్చుండిన

నను చూస్తుంటే నవొస్తోందా?

ఉడుతల్లారా:
బుడతల్లారా:
ఇదినా గీతం, వింటారా ?

9-6-1934

## అవతలిగట్టు

-----ఇవేమిటివింత భయాలు?
-----ఇంట్లో చీకటి ;
-----ఇవేమిటిఅపసరాలు ?
-----తెగిందితీగ :
-----అవేమిటారంగుల నీడలు ?
-----చావూ,బ్రతుకూ ;
-----ఎచటికిపోతా వీ రాత్రి ?
-----అవతలిగట్టుకు ;

16-6-1934

## సాహసి

ఎగిరించకులోహవిహంగాలను;
కదిలించకుసుప్త భుజంగాలను;

ఉండనీ,
మస్తిష్కకులాయంలో;
మనోవల్మీకంలో;

అంతరాళభయంకర
ప్రాంతరాలనానీ విహారం ?
ముళ్ళదారినానీ సంచారం ?

పలికించకుమౌనమృదంగాలను;
కెరలించకుశాంతతరంగాలను;
హృదయంలోదీపం పెట్టకు :
మంత్రనగిరిసరి హద్దులుముట్టకు ;

9-7-1934

# కళారవి

పోనీ,పోనీ.
పోతేపోనీ :
సతుల్, సుతుల్, హితుల్పోనీ
పోతేపోనీ :
రానీ,రానీ ,
వస్తేరానీ ;
కష్టాల్, నష్టాల్ ,
కోపాల్,తాపాల్, శాపాల్, రానీ ;
వస్తేరానీ ;
తిట్లూ, రాట్లూ, పాట్లూ, రానీ ;
రానీ,రానీ :
కానీ,కానీ ;
గానం, ధ్యానం ;
హసం,లాసం ;
కానీ: కానీ ;
కళారవీ: పవీ : కవీ :

11-7-1934

# భిక్షువర్షీయసి

దారిపక్క, చెట్టు క్రింద,
ఆరినకుంపటి విధాన
కూర్చున్నదిముసల్దొకతె
మూలుగుతూ,ముసురుతున్న
ఈగలతోవేగలేక.

ముగ్గుబుట్టవంటితలా,
ముడుతలుతేరిన దేహం,
కాంతిలేనిగాజు కళ్ళు,
తనకన్నా శవం నయం.

పడిపోయెనుజబ్బు చేసి ;
అడుక్కునేశక్తి లేదు;
రానున్నదిచలికాలం;
దిక్కులేనిదీనురాలు.

ఏళ్ళుముదిరి కీళ్ళుకదలి,
బతుకంటేకోర్కె సడలి---
పక్కనున్నబండరాతి
పగిదిగనేపడి ఉన్నది.

"ఆఅవే మరణిస్తే
ఆపాపం ఎవరి" దని
వెర్రిగాలిప్రశ్నిస్తూ
వెళ్ళిపోయింది;

ఎముకముక్క కొరుక్కుంటు
ఏమీఅనలేదు కుక్క.
ఒకఈగను పడవేసుకు
తొందరగాతొలగె తొండ

క్రమ్మె చిమ్మ చీకట్లూ,
దుమ్ము రేగెనంతలోన.
"ఇదినా పాపం కా"దనె
ఎగిరివచ్చి ఎంగిలాకు.

13-8-1934

## ఒకక్షణంలో....

ఒకక్షణంలో
    మనస్సులో ఏదో స్మృతి
    తటస్మణి
    మణీఘృణి
    ఏదో మతి వికాసించి.

క్షణంలో
    అదే పరుగు
    మరేడకో...
    ఆకులలో చీకటిలో
    ఇరుల ఇరుకులలో
    చినుకులలో
    ఏడనో మరపులలో
    మరపుల మడతలలో
    కనబడక :

ఒకక్షణంలో
    పూరపు సఖుని ముఖం
    నవులతో
    రంగుల పువులతో
    కలకలమని కళలుకురిసి
    హర్షంతో
    ఆశావర్షంతో
    కనుల వెనుక తెరముందర
    కనిపించి,

మరుక్షణం
    విడివడి మరేడకో--
    వడివడి మరేడకో:

ఒకక్షణంలో
        సకల జగం
        సరభసగమనంతో....

పిమ్మటనిశ్శబ్దం.

ఆక్షణమందే
        గుండెల కొండలలో
        మ్రోగును మార్మోగును
        హుటాహుటిపరుగెత్తే
        యుగాల రథనాదం.

30-10-1984

## పరాజితులు

అలసినకన్నులు కాంచేదేమిటి?
తొణకినసప్నం,
తొలగినసర్గం ;

చెదిరినగుండెల నదిమేదేమిటి ?
అవతల,ఇవతల
అరులైఇరులై ;

విసిగినప్రానుల పిలిచేదెవరు ?
దుర్హతి,దుర్గతి,
దుర్మతి,దుర్మృతి :

27-1-1935

## ఆ:!

నిప్పులుచిమ్ముకుంటూ
నింగికినే నెరిగి పోతే,
నిబిడాశ్చర్యంతోవీరు---

నెత్తురుక్రక్కుకుంటూ
నేలకునే రాలిపోతే
నిర్దాక్షిణ్యంగావీరె...

2- 2-1935

# ఉన్మాది

అలకలన్నీఅట్టకట్టిన,
బొమికలన్నీప్రోపుపట్టిన,
కాగితంవలెపలచబారిన
వెర్రివాడా: కుర్రవాడా :

వీధికంతావెక్కిరింతగ,
ఊరికంతాదిష్టిబొమ్మగ,
తూముప్రక్కనధూళిలోనే
తూలుతున్నావా:

నీవుచూసే వెకిలి చూపూ,
నీవుతీసే కూనిరాగం,
మాకుతెలియని నీ ప్రపంచపు
మహారణ్యపుచిక్కుదారులు :

వెర్రివాడా: కుర్రవాడ :
నిన్నుచూసీ చూడనట్టే
తెలివిమీరినపెద్దమనుషులు
తొలగిపోతారు:

వెర్రివాడా: కుర్రవాడా :
క్షమిస్తావా: సహిస్తావా :
బుద్ధిమంతులునీకు చేసిన
దురన్యాయాన్ని:

అట్లుచూడకు , అట్లు పాడకు,
మమ్ము వేళాకోళ మాడకు:
వెర్రివాడా: కుర్రవాడా :
వేడుకుంటాము.

-1935

## సిన్‌బర్న్ కవికి

విషంక్రక్కే భుజంగాలో,
కదంత్రొక్కే తురంగాలో,
మదంపట్టిన మాతంగాలో
కవీ,నీ పాటల్ ?

వలయవిచల దిహంగాలో,
నిలయసాగర తరంగాలో,
యుద్ధగుంజన్మృదంగాలో
కవీ,నీ పాటల్ ?

షెల్లీకవనపు హల్లీసకమూ,
ఫ్రెంచిగీతుల మంచిరీతులు,
మోహినీగంధర్వగానం
కవీ,నీ పాటల్ :

ఎర్రకాంతులఇనోదయమూ,
రెక్కవిప్పిన రివల్యూషన్,
కడలివలపూ, వలపుకడలీ
కవీ,నీ పాటల్ :

కవీ: నీ గళ గళస్మంగళ
కళాకాహళ హళాహళిలో
కలిసిపోతిని: కరగి పోతిని :
కానరాకేకదలిపోతిని :

1936

## అద్వైతం

ఆనందంఅర్ణవమైతే,
అనురాగంఅంబరమైతే---

అనురాగపు టంచులుచూస్తాం,
ఆనందపు లోతులుతీస్తాం.

నీకంకణ నిక్వాణంలో,
నాజీవన నిర్వాణంలో---
నీమదిలో డోలలుతూగీ,
నాహృదిలో జ్వాలలు రేగీ ----
నీతలపున రేకులుపూస్తే,
నావలపున బాకులుదూస్తే---

మరణానికి ప్రాణంపోస్తాం,
స్వర్గానికి నిచ్చెనవేస్తాం.

హసనానికిరాణివి నీవై,
వ్యసనానికిబానిస నేనై---
విషమించినమదీయ ఖేదం,
వసుమించినతదీయ మోదం---
విషవాయవులైప్రవహిస్తే---

ప్రపంచమును పరిహాసిస్తాం,
భవిష్యమునుపరిపాలిస్తాం

వాసంతసమీరం నీవై,
హేమంతతుషారం నేనై ----
నీఎగిరిన జీవవిహంగం
నాపగిలిన మరణమృదంగం----
చిగురించినతోటలలోనో,
చితులుంచినచోటులలోనో---
వలయములైచలించినపుడే,
విలయములైజ్వలించినపుడే--

కాలానికి కళ్ళెం వేస్తాం,
ప్రేమానికి గొళ్ళెం తీస్తాం.

నీమోవికి కావిని నేనై,
నాభావికి దేవివి నీవై---
నీకంకణ నిక్వాణంలో,
నాజీవన నిర్వాణంలో---
ఆనందంఅర్ణవమైతే,

అనురాగంఅంబరమైతే---

ప్రపంచమును పరిహసిస్తాం,
భవిష్యమునుపరిపాలిస్తాం.

1936

## వాడు

అందరంకలిసి చేసిన ఈ
అందమైనవస్తుసముదాయంఅంతా
ఎక్కడోఒక్కడే వచ్చి
ఎత్తుకుపోతూ ఉంటే చూచి,
"అన్యాయం,అన్యాయం :"అని మేమంటే---
"అనుభవించాలిమీ కర్మ " అంటాడు.

పొద్దుపొడిచిపొద్దుగడిచేదాకా
ఎద్దుల్లాగపనిచేసే మమ్మల్ని
మొద్దుల్నీమొరటుల్నీ చేసి
ముద్దకికూడా దూరం చేశాడు.
"ఘోరంఇది, దారుణం ఇ"దంటే--
"ఆచారం: అడుగు దాటరా " దంటాడు.

భరించడంకష్టమైపోయి
పనిముట్లుమేము క్రిందనుపడవైచి---
"చెయ్యలేం,చస్తున్నాం మేము,
జీవనానికిఆసరా చూపించ" మంటే---
నోరుమూసి,జోడుతీసికొట్టి
"దౌర్జన్యానికిదౌర్జన్యం మం"దంటాడు.

## అభ్యుదయం

ఏవో,
ఏవోవో,ఏవోవో
ఘోషలువినబడుతున్నాయ్:
గుండెలువిడిపోతున్నాయ్:

ఎవరో,
ఎవరెవరో,ఎవరెవరో

తలవిరబోసుకు
నగ్నంగానర్తిస్తున్నారు : భయో
దిగ్నంగావర్తిస్తున్నారు :

అవిగో:
అవిగవిగో : అవి గవిగో :
ఇంకిన, తెగిపోయిన, మరణించిన
క్రొన్నెత్తురు: విపంచికలు : యువయోధులు:
నేడే,
ఈనాడే,ఈనాడే--
జగమంతాబలివితర్ది :
నరజాతికిపరివర్తన :
నవజీవనశుభసమయం : అభ్యుదయం:

2-4-1937

# వ్యత్యాసం

అదృష్టవంతులుమీరు,
వెలుగునుప్రేమిస్తారు,
ఇరులనుదేషిస్తారు,
మంచికీచెడ్డకీ నడుమ
కంచుగోడలున్నాయిమీకు.

మంచిగదిలోనే
సంచరిస్తాయిమీ ఊహలు.
ఇదివరకేఏర్పడిందా గది.
అందుకేవడ్డించిన విస్తరిమీ జీవితం.
నిశ్చలనిశ్చితాలు మీవి.
మంచినిగురించి,
మర్యాద,మప్పితం గురించి,
నడతా,నాణ్యం, విలువలవిషయం
నిశ్చలనిశ్చితాలు మీవి.

మీకన్నులచూపులు సరళ రేఖలో:
రేఖచెదిరితే గొల్లుమనిపోతారు.
రేఖకవతలి వారంతా నేరగాళ్ళు.

రేఖనురక్షించడానికే
న్యాయస్థానాలు,రక్షకభట వర్గాలు,
చెరసాలలు,ఉరికొయ్యలు,
రేఖనుకాపాడక తీరదు.

అభాగ్యులంమేము,
సరిహద్దులుదొరకని
సంధ్యలలోఆ సంచారం.
అన్నీసమస్యలే సందేహాలేమాకు.

వెలుగులోనిచీకట్లే,
ఇరులలోనిమిణుగురులే చూస్తాం.
నూరుదోషాలలోనిఒక ఘోరం :
వ్యత్యాసాలూ,వ్యాఘాతాలే
అడుగడుగునామాకు.
మావంట మే మే వండుకోవాలి.
ఒక్కక్కమారువిస్తరే దొరకదు,
జీవితపుసన్నని సందులకే
ఆకర్షణమాకు.

మాదృష్టికి వర్తులమార్గం
ఆద్యంతరహితం.
సంధ్యాజీవులం, సందేహభావులం
ప్రశ్నలే,ప్రశ్నలే.
జవాబులుసంతృప్తిపరచవు.
మాకుగోడలు లేవు.
గోడలనుపగులగొట్టడమేఆ పని.

అలజడిమా జీవితం.
ఆందోళనమా ఊపిరి.
తిరుగుబాటుమా వేదాంతం.
ముళ్ళూ,రాళ్ళూ, అవాంతరాలెన్నిఉన్నా
ముందుదారి మాది

ఉన్నచోటుచాలును మీకు.
ఇంకావెనక్కి పోతామంటారుకూడా
మీలోకొందరు.

ముందుకుపోతాం మేము.
ప్రపంచంమా వెంట వస్తుంది.

తృప్తిగాచచ్చిపోతారు మీరు.
ప్రపంచంమిమ్మల్ని మరిచిపోతుంది.

అభిప్రాయాలకోసం
బాధలులక్ష్యపెట్టనివాళ్ళు
మాలోకివస్తారు.

అభిప్రాయాలుమార్చుకొని

సుఖాలుకామించే వాళ్ళు
మీలోకిపోతారు.

25-4-1937

మిథ్యావాది

మాయంటావా? అంతా

మిథ్యంటావా?

నాముద్దుల వేదాంతీ:

ఏ మంటావు?

మాయంటావూ? లోకం

మిథ్యంటావూ?

కనబడినదికనబడదని

వినబడినదివినబడదని

జగతిమరువు, సప్నం, ని

శ్శబ్దంఇది

మాయ:మాయ :

మాయంటావూ? అంతా

మిథ్యంటావూ?

జమిందారురోల్సుకారు

మాయంటావూ? బాబూ

ఏమంటావు?

మహారాజుమనీపర్సు

మాయంటావూ? సామీ

ఏ మంటావూ?

మరఫిరంగి, విషవాయువు

మాయంటావూ?ఏం,

ఏ మంటావు?

పాలికాపునుదుటి చెమట,

కూలివానిగుండె చెరువు,

బిచ్చగానికడుపు కరువు

మాయంటావూ?

తుపానులూ,భూకంపం,

తిరుగుబాట్లు,సంగ్రామం,

సంగ్రామం,సంగ్రామం,

మాయంటావూ? ఏయ్

ఏమంటావు?

జగతిమరపు, సప్నం, ని

శ్శబ్దం,ఇది

మాయ: మాయ :

మాయ: మాయ :

మాయ: మాయ :

మాయంటావూ? అంతా

మిథ్యంటావూ?

1937

## కవితా!ఓ కవితా!

కవితా! ఓ కవితా !
నాయువకాశల నవపేశలసుమగీతావరణంలో
నినునే నొక సుముహూర్తంలో,
అతిసుందర సుస్యందనమందున
దూరంగావినువీధుల్లో విహరించే
అందనిఅందానివిగా
భావించినరోజులలో,
నీకైబ్రతుకే ఒక తపమై
వెదుకాడేనిమిషాలందు నిషాలందున,
ఎటునే చూసిన చటులాలంకారపు
మటుమాయలనటనలలో
నీరూపం కనరానందున,
నాగుహలో, కుటిలో,చీకటిలో
ఒక్కడనైస్రుక్కిన రోజులులేవా ?

నీప్రాబల్యంలో,
చిరదీక్షా శిక్షా తపస్సమీక్షణలో,
నిశ్చలసమాధిలో,
సర్గదారపుతోరణమై వ్రేలిననా
మస్తిష్కంలో
ఏయేఘోషలు, భాషలు,దృశ్యాల్ తోచాయో?
నేనేయే చిత్రవిచిత్ర శ్యమంత
రోచిర్నివహంచూశానో :
నాగీతం ఏయే శక్తులలో
ప్రాణస్పందనపొందిందో ?
నీకైనే నేరిన వేయేధనులో,
ఏయేమూలల వెదికినప్రోవుల
ప్రోవులరణన్ని నాదాలో;

నడిరేయాకస మావర్తించిన.
మేఘూలావర్షించిన,
ప్రచండఝుంఝూ ప్రభంజనం
గజగజలాడించిన
నడిసంద్రపు కెరటాల్లో మ్రోగిన
శంఖారావం,ఢంకాధ్వానం ;

ఆ రాత్రే,
కారడవులలోలయాతీతమై
విరుతించిననానా జంతుధ్వనులో?
నక్ష త్రాంతర్నిబిడనిఖిలగానం,
భూకంపాలు,ప్రభుత పతనాలు,
విప్లవం,యుద్ధం,
అన్నీనీ చైతన్యం:
నీవిశరూప సాక్షా త్కారం

మరినిన్ను స్మరిస్తే
నాకగుపించే దృశ్యాలా?
వినిపించేభాష్యాలా ?
అగ్నిసరస్సున వికసించిన వజ్రం:
ఎగిరేలోహశ్యేనం:
ఫిరంగిలోజరం ధ్వనించేమృదంగ నాదం

ఇంకానే నేం విన్నానా ?
నడిరేయినిద్దురలో
అపుడేప్రసవించిన శిశువునెడద నిడుకొని
రుచిరసప్నాలను కాంచే
జవరాలిమనఃప్రపంచపు , టావర్తాలు:
శిశువుచిత్ర నిద్రలో
ప్రాచీనస్మృతు లూచేచప్పుడు :
వైద్యశాలలో,
శస్త్రకారునిమహేంద్రజాలంలో,
చావుబ్రతుకుల సంధ్యాకాలంలో
కన్నులుమూసినరోగార్తుని
రక్తనాళసంస్పందన :
కాలువనీళులలో జారిపడి
కదలకనైనా చాలని

త్రాగుబోతువ్య క్తావ్య క్తాలాపన:
ప్రేలాపన:

కడుపుదహించుకుపోయే
పడుపుకత్తెరాక్షసరతిలో
అర్ధనిమీలతనేత్రాల
భయంకరబాధల పాటలపల్లవి :
ఉరితీయబడ్డశిరస్సు చెప్పిన రహస్యం:
ఉన్మాదిమనస్సినీవాలిలో
ఘూకంకేకా,భేకంబాకా :
సమ్మెకట్టినకూలీల,
సమ్మెకట్టినకూలీల భార్యల, బిడ్డల
ఆకటిచీకటి చిచ్చుల

హాహాకారం: ఆర్తారావం :
ఒకలక్ష నక్షత్రాలమాటలు,
ఒకకోటి జలపాతాలపాటలు,
శతకోటిసముద్రతరంగాలమ్రోతలు :
విన్నానమ్మా: విన్నా, నెన్నో విన్నాను.
నావిన్నవి కన్నవి విన్నవించగా
మాటలకైవెదుకాడబోతే---
అవి,
పుంఖానుపుంఖాంగా
శ్మశానాలవంటినిఘంటువుల దాటి,
వ్యాకరణాలసర్పపరిషంగం వదలి---
వడిగా,వడివడిగా
వెలువడినై,పరుగిడినై, నా యెదనడుగిడినై:
ఆ చెలరేగినకలగాపులగవు
విలయావర్తపు
బలవత్ఝురవత్ పరివర్తనలో.
నేనేయే వీధులలో
చంక్రమణంచేశానో,
నాసృష్టించిన గానంలో
ప్రక్షుళితమామక పాపపరంపర
లానందవశంవద హృదయునిజేస్తే--
నీకైమేలుకొనిన
సకలేంద్రియములతో

ఏదిరచిస్తున్నానో, చూస్తున్నానో,
ఊపిరితీస్తున్నానో
నిరికల్పసమాధిలో
నాప్రాణం నిరాణం పొందిందో,
అటునను మంత్రించిన,
సమ్మొగ్ధంగావించినఆ గాంధరానికి,
తారానివహప్రేమసమాగమంలో
జన్మించినసంగీతానికి.......
నానాడుల తీగలపైసాగిన
నాదబ్రహ్మపుపరిచుంబనలో,.
ప్రాణావసానవెళాజనితం,
నానాగానానూనసానావళితం,
బ్రతుకునుప్రచండభేరుండగరు
త్పరిరంభంలోపట్టిన గానం,
సుఖదు:ఖాదికదందాతీతం.
అమోఘు,మగాధ, మంచిత్య,మమేయం,
ఏకాంతం,ఏకైకం,
క్షణికమైశాశతమైన దివ్యానుభవం,
బ్రహ్మసుభవంకలిగించిన,
ననుకరిగించిన కవనఘృణీ:
రమణీ:
కవితా: ఓ కవితా :

నాజనని గర్భంలో,
ఆకారంలేకుండా నిద్రిస్తూన్న
నాఅహంకారానికి
ఆకలిగొల్పించిన నాడో:
నాబహిరంత రింద్రియాలలో
ప్రాణంప్రసరించగ, నే నీ భూలోకంలోపడి
సుఖదు:ఖాలేవేవో
వస్తూంటేతలదాలిచి
ప్రపంచపరిణాహంలో
ప్రయాణికుడనై,
పరివ్రాజకుడనై,
విహలంగావర్తించేవేళ
అభయహస్తముద్రతో నునుదరిసిన
నన్నుపునీతుని కావించినకవితా :

లలితలలిత కరుణామహితా:
అనుపమితా:
అపరిమితా:
కవితా: ఓ కవితా :

నేడోనా ఊహాంచల
సాహసికాంసంకప్పిన నా
నిట్టూర్పులువినిపిస్తాయా ?
నేనేదో విరచిస్తానని,
నారచనలలో లోకంప్రతిఫలించి,
నాతపస్సు ఫలించి,
నాగీతం గుండెలలోఘూర్ణిల్లగ
నాజాతి జనులుపాడుకొనే
మంత్రంగామ్రోగించాలని
నాఆకాశాలను
లోకానికిచేరువుగా,
నాఆదర్శాలను
సోదరులంతాపంచుకునే
వెలుగులరవల జడిగా,
అందీఅందకపోయే
నీచేలాంచములవిసరుల
కొసగాలులతోనిర్మించిన
నానుడి నీ గుడిగా,
నాగీతం నైవేద్యంగా,హృద్యంగా,
అర్పిస్తానో
నావిసరిన రస విస్ఫుమర
కుసుమపరాగం :
ఓహో: ఓ రసధుని : మణిఖని: జననీ : ఓ కవితా :
కవితా: కవితా : ఓ కవితా :

1937

## నవకవిత

సింధూరం, రక్తచందనం,
బందూకం, సంధ్యారాగం,
పులిచంపిన లేడినెత్తురూ,
ఎగరేసిన ఎర్రజెండా,
రుద్రాలిక నయనజాలిక,
కలకత్తా కాళిక నాలిక
కావాలోయ్ నవకవనానికి--

ఘాటెక్కిన గంధక ధూమం,
పోటెత్తిన సప్త సముద్రాల్,
రగులుకొనే రాక్షసబొగ్గూ,
బుగులుకొనే బుక్కాగుండా,
వికసించిన విద్యుత్తేజం,
చెలరేగిన జనసమ్మర్దం
కావాలోయ్ నవకవనానికి--

రాబందుల రెక్కల చప్పుడు,
పొగగొట్టపు భూంకార ధ్వని,
అరణ్యమున హరీంద్ర గర్జన,
పయోధర ప్రచండ ఘోషం
ఖడ్గమృగోదగ్రవిరావం,
ఝంఝానిల షడ్జధ్వానం
కావాలోయ్ నవకవనానికి--

కదిలేదీ కదిలించేదీ,
మారేదీ మార్పించేదీ,
పాడేదీ పాడించేదీ.
పెనునిద్దుర వదలించేదీ,
మునుముందుకు సాగించేదీ,

పరిపూర్ణపు బ్రతుకిచ్చేదీ
కావాలోయ్ నవకవనానికి.

3-8-1937

## దేశ చరిత్రలు

ఏ దేశ చరిత్ర చూసినా
ఏమున్నది గర కారణం ?
నరజాతి చరిత్ర సమస్తం
పరపీడన పరాయణతం.

నరజాతి చరిత్ర సమస్తం
పరస్పరాహరణోద్యోగం :
నరజాతి చరిత్ర సమస్తం
రణరక్త ప్రవాహసిక్తం.

బీభత్సరస ప్రధానం,
పిశాచగణ సమవాకారం :
నరజాతి చరిత్ర సమస్తం
దరిద్రులను కాల్చుకుతినడం.

బలవంతుల దుర్బల జాతిని
బానిసలను కావించారు ;
నరహంతలు ధరాధిపతులై
చరిత్రమున ప్రసిద్ధి కెక్కిరి.

రణరంగం కానిచోటు భూ
స్థలమంతా వెదకిన దొరకదు :
గతమంతా తడిసె రక్తమున,
కాకుంటే కన్నీళులతో.

చల్లారిన సంసారాలూ,
మరణించిన జన సందోహం,
అసహాయుల హాహాకారం
చరిత్రలో మూలుగుతున్నవి.

వైషమ్యం, స్వార్థపరతం,
కౌటిల్యం, ఈర్ష్యలు, స్పర్ధలు.

మాయలతో మారు పేర్లతో
చరిత్రగతి నిరూపించినవి.

చెంఘీజ్ ఖాన్, తామర్లేనూ,
నాదిర్షా, ఘజ్నీ, ఘోరీ,
సికందరో ఎవడైతేనేం ?
ఒక్కొక్కడూ మహాహంతకుడు.

వైకింగులు, శేతహూణులూ,
సిధియన్లూ, పారశీకులూ,
పిండారులు, థగ్గులు కట్టిరి
కాలానికి కత్తుల వంతెన.

అజ్ఞానపు టంధయుగంలో
ఆకలిలో, ఆవేశంలో---
తెలియని ఏ తీవ్రశక్తులో
నడిపిస్తే నడిచి మనుష్యులు

అంతా తమ ప్రయోజకతం,
తామే భువి కధినాధులమని,
స్థాపించిన సామ్రాజ్యాలూ,
నిర్మించిన కృత్రిమచట్టాల్

ఇతరేతర శక్తులు లేస్తే
పడిపోయిన పేకమేడలై:
పరస్పరం సంఘర్షించిన
శక్తులలో చరిత్ర పుట్టెను.

చిరకాలం జరిగిన మోసం,
బలవంతుల దౌర్జన్యాలూ,
ధనవంతుల పన్నాగాలూ
ఇంకానా : ఇకపై చెల్లవు.

ఒక వ్యక్తి మరొక్క వ్యక్తి
ఒక జాతిని వేరొక జాతి
పీడించే సాంఘిక ధర్మం
ఇంకానా? ఇకపై సాగదు.

చీనాలో రిక్షావాలా,

చెక్ దేశపు గనిపనిమనిషీ,
ఐర్లాండున ఓడ కళాసీ,
అణగారిన ఆర్తులందరూ--

హాటెన్‌టాట్, జూలూ, నీగ్రో,
ఖండాంతర నానా జాతులు
చారిత్రక యథార్థతతం
చాటిస్తా రొక గొంతుకతో.

ఏ యుద్ధం ఎందుకు జరిగెనో ?
ఏ రాజ్యం ఎన్నాళ్ళుందో ?
తారీఖులు, దస్తావేజులు
ఇవి కావోయ్ చరిత్రకర్థం.

ఈ రాణీ ప్రేమ పురాణం,
ఆ ముట్టడికైన ఖర్చులూ,
మతలబులూ, కైఫీయతులూ
ఇవి కావోయ్ చరిత్రసారం

ఇతిహాసపు చీకటి కోణం
అట్టడుగున పడి కాన్పించని
కథలన్నీ కావాలిప్పుడు :
దాచేస్తే దాగని సత్యం.

నైలునదీ నాగరికతలో
సామాన్యుని జీవన మెట్టిది ?
తాజమహల్ నిర్మాణానికి
రాళ్ళెత్తిన కూలీలెవరు ?

సామ్రాజ్యపు దండయాత్రలో
సామాన్యుల సాహసమెట్టిది ?
ప్రభువెక్కిన పల్లకి కాదోయ్,
అది మోసిన బోయీలెవరు ?

తక్షశిలా, పాటలిపుత్రం,
మధ్యధరా సముద్రతీరం,
హరప్పా, మొహెంజొదారో,
క్రో - మాన్యాన్ గుహముఖాల్లో--

చారిత్రక విభాతసంధ్యల
మానవకథ వికాసమెట్టిది ?
ఏ దేశం ఏ కాలంలో
సాధించిన దే పరమార్థం ?

ఏ శిల్పం ? ఏ సాహిత్యం?
ఏ శాస్త్రం ? ఏ గాంధర్వం ?
ఏ వెల్గులకీ ప్రస్థానం ?
ఏ సప్నం ? ఏ దిగిజయం ?

10-4-1938

## జ్వాలాతోరణం

సర్గనరకములఛాయా దేహళి,
తెలి,నలితలుపులు తెరచి,మూసుకొని-
సర్గవిలయ హేమంతవసంత
ధ్వాంతకాంతి విక్రాంత వెళలో,

చావుపుట్టుకల పొలిమేరలలో
ఆవులించెనొక చితాగ్ని కుండం:
అనాధజీవులసమాధులీన్
అఘోరించిఘోషించాయి :

ఇదేమి: లోకం హిరణ్యనేత్రుని
పదాఘాతమునప్రతిధ్వనించగ,
కురుక్షేత్రమునక్రుద్ధవృకోదరు
గదాఘాతమునగజగజలాడగ,

జాతిజాతి నిర్ఘాత పాతనం
ఘాతహేతువై,కాల్కేతువై,
అదెసంవర్తపు తుపానుమేఘం
తొలిగర్జించిన తూర్యవిరావం:

ప్రదీప్తకీలాప్రవాళమాలా
ప్రపంచవేలాప్రసారములలో,
మిహిరవాజితతి: మఘవ ధనుర్ద్యుతి:
పుడమికినేడే పుట్టినరోజట:

1938

## మానవుడా!

రాశిచక్రగతులలో

రాత్రిందివాలపరిణామాలలో,
బ్రహ్మాండగోళాల పరిభ్రమణాలలో,
కల్పాంతాలకుపూరం కదలిక పొందిన
పరమాణువుసంకల్పంలో,
ప్రభవంపొందినవాడా :
మానవుడా: మానవుడా :

సౌందర్యంఆరాధించేవాడా :
కవితలో,శిల్పంలో---
పురుగులో,పుష్పంలో--
మెరుపులో,మేఘంలో
సౌందర్యంఆరాధించే వాడా :
జీవించేవాడా:
సుఖించేవాడా: దు:ఖించేవాడా:
విహలుడా: వీరుడా :
ప్రేమించేవాడా:
వియోగీ: యోగీ : భోగీ :త్యాగీ:

ఆలోచనలుపోయేవాడా :
అనునిత్యంఅనేషించేవాడా :
చెట్టూ,చెరువూ, గట్టూ,పుట్టా
ఆకసంలో,సముద్రంలో
అనేషించేవాడా:
అశాంతుడా: పరాజయం ఎరుగనివాడా:
ఊర్ధ్వదృష్టీ: మహామహుడా:
మహాప్రయాణికుడా:
మానవుడా: దానవుడా :
కాట్లాడుకునేవాడా :
ఓరలేనివాడా:
సంకుచితసభావుడా:
అయ్యో: మానవుడా :

ఓహో: మానవుడా :
ధర్మస్థాపనకుయుద్ధంచేసేవాడా:
అన్యాయంభరించలేనివాడా :
ఆదర్శజీవీ: మహాత్మా : మానవుడా:
ఆసియా,అమెరికా, యూరప్,

ఆఫ్రికా,ఆస్ట్రేలియాలలో
సముద్రదీపాలలో,
పట్టణాలలో,పల్లెలలో,
ధనివో,దరిద్రుడవో,
వృద్ధుడవో,యువకుడవో,
తెల్లని,నల్లని, ఎర్రని, పచ్చనిరంగో,
బలవంతుడివో,బలహీనుడివో
బ్రతికేవాడా: పాడేవాడా : మానవుడా: మానవుడా :
అవిభక్తకుటుంబీ:
ఏకరక్తబంధూ:
మానవుడా: మానవుడా :
అనేకభాషలు మాట్లాడేవాడా:
అనేకస్థలాలలోతిరిగేవాడా :
అనేకకాంతులు వెదజల్లేవాడా:
సహృదయా: సదయా : సన్మార్గగామీ:

సముద్రాలుదాటేవాడా :
ఎడారులూ,పరతాలూ గడచేవాడా:
ఆకాశాలనువెదికేవాడా :
నక్షత్రాలనుశోధించేవాడా :
పిపాసీ: తపసీ :

వంతెనలునిర్మించేవాడా :
వైద్యశాలలు,వస్తుప్రదర్శనశాలలు,
గ్రంథాగారాలు,పరిశ్రమాలయాలు,
ధూమశకటాలూ,నౌకలూ, విమానాలూ
నిర్మించినవాడా:
దూరదృష్టి,దూరశ్రవణ శక్తులు
సాధించినవాడా:
మానవుడా: మానవుడా :

రసైకజీవీ:
కవీ: నటుడా : శిల్పాచార్యా:
గానకళాకోవిదుడా: వేదాంతీ :
విజ్ఞానధనీ: భావధునీ :

దుఃఖమయా: దయాశూ : పరదుఃఖాసహనశీలీ:
చీమనికూడచంపటానికి

చేతులురానివాడా :

బుద్ధమూర్తీ:

జీసస్:

సంఘవశూ: శ్రమైకజీవీ :

శరీరపరీవృతుడా :

ఘర్మవర్ష వయోధుడా:

రక్తకణసమష్టి కుటుంబీ:

కష్టజీవీ: కార్మికుడా : మానవుడా

కూలీ: మాలీ : రైతూ :

గుడిసెలలోబ్రదికేవాడా :

గంజినీళ్ళుతాగి కాలం గడిపేవాడా :

కడుపెడుసంతానం కలిగినవాడా:

ఆకలికన్నూ: మానవుడా :

తిరగబడేవాడా: ప్రశ్నించేవాడా :

అన్యాయాలకుఆహుతి కావటానికైనా

జంకనివాడా :

ఖైదీ:

రౌడీ:

ఖూనీకోర్:

బేబి:

మానవుడా: మానవుడా :

1938

# ప్రతిజ్ఞ

పొలాలనన్నీ,
హలాలదున్నీ,
ఇలాతనంలో హేమం పిండగ---
జగానికంతా సౌఖ్యం నిండగ--
విరామమెరుగక పరిశ్రమించే,
బలంధరిత్రికి బలికావించే,
కర్షకవీరుల కాయం నిండా
కాలువకట్టే ఘర్మ జలానికి,
ఘర్మజలానికి.
ధర్మజలానికి,
ఘర్మజలానికి ఖరీదులేదోయ్ :

నరాలబిగువూ,
కరాలసత్తువ
వరాలవర్షంకురిపించాలని,
ప్రపంచభాగ్యం వర్ధిల్లాలని----
గనిలో,వనిలో, కార్ఖానాలో
పరిక్లమిస్తూ,
పరిప్లవిస్తూ,
ధనికసామికి దాస్యం చేసే,
యంత్రభూతములకోరలు తోమే,
కార్మికవీరుల కన్నుల నిండా
కణకణ మండే,
గలగలతొణకే
విలాపాగ్నులకు,విషాదాశ్రులకు
ఖరీదుకట్టేషరాబు లేడోయ్:

నిరపరాధులైదురదృష్టంచే

చెరసాలలో చిక్కేవాళ్ళూ---
లోహరాక్షసుల పదఘట్టనచే
కొనప్రాణంతోకనలేవాళ్ళూ--
కష్టంచాలకకడుపుమంటలే
తెగించిసమ్మెలు కట్టేవాళ్ళూ---
శ్రమనిష్ఫలమై,
జనినిష్ఠురమై,
నూతినిగోతిని వెదకేవాళ్ళూ--
అనేకులింకాఅభాగ్యులంతా,
అనాధలంతా
అశాంతులంతా
దీర్ఘశ్రుతిలో,తీవ్రధనితో
విప్లవశంఖంవినిపిస్తారోయ్ :

కావున- లోకపుటన్యాయాలూ,
కాల్చేఆకలి, కూల్చే వేదన,
దారిద్ర్యాలూ,దౌర్జన్యాలూ
పరిష్కరించే,బహిష్కరించే
బాటలుతీస్తూ,
పాటలువ్రాస్తూ,
నాలోకదలే నవ్యకవితం
కార్మికలోకపుకల్యాణానికి,
శ్రామికలోకపు సౌభాగ్యానికి,
సమర్పణంగా
సమర్చనంగా---
త్రిలోకాలలో
త్రికాలాలలో,
శ్రమైకజీవన సౌందర్యానికి
సమానమైనదిలేనేలేదని
కష్టజీవులకు,
కర్మవీరులకు
నిత్యమంగళంనిర్దేశిస్తూ,
స్వస్తివాక్యములుసంధానిస్తూ,
స్వర్ణవాద్యములుసంరావిస్తూ ---
వ్యథార్తజీవిత యథార్థ దృశ్యం
పునాదిగాఇక జనించబోయే
భావివేదములజీవనాదములు

జగత్తుకంతాచవులిస్తానోయ్:

కమ్మరికొలిమీ, కుమ్మరి చక్రం,
జాలరిపగ్గం,
సాలెలమగ్గం,
శరీరకష్టంస్ఫురింపజేసే
గొడ్డలి,రంపం, కొడవలి, నాగలి,
సహస్రవృత్తుల సమస్తచిహ్నాలు---
నావినుతించే,
నావిరుతించే,
నావినిపించే నవీన గీతికి,
నావిరపించే నవీనరీతికి,
భావం:
భాగ్యం:
ప్రాణం:
ప్రణవం.

7 - 5-1937

## చేదుపాట

ఔనునిజం, ఔను నిజం,
ఔనునిజం, నీ వన్నది,
నీవన్నది, నీ వన్నది,
నీవన్నది నిజం,నిజం :

లేదుసుఖం, లేదు సుఖం,
లేదుసుఖం జగత్తులో;
బ్రతుకువృధా, చదువువృధా,
కవితవృధా: వృధా, వృధా :

మనమంతాబానిసలం,
గానుగలం,పీనుగులం:
వెనుకదగా, ముందు దగా,
కుడియెడమల దగా,దగా :

మనదీఒక బ్రతుకేనా ?
కుక్కలవలె,నక్కలవలె:
మనదీఒక బ్రతుకేనా ?
సందులలోపందులవలె:

నిజంసుమీ, నిజం సుమీ,
నీవన్నది నిజంసుమీ :
బ్రతుకుఛాయ, చదువుమాయ,
కవితకరక్కాయ సుమీ :

లేదుసుఖం, లేదు రసం,
చేదువిషం జీవఫలం :
జీవఫలం చేదువిషం,
చేదువిషం, చేదు విషం :

ఔనునిజం, ఔను సుమా,
ఔనునిజం నీ వన్నది:
నీవన్నది, నీ వన్నది,
నీవన్నది నిజం,నిజం :

14-5-1937